చెడుపై మంచి విజయం సాధించిన రోజే విజయదశమి -జనార్ధనరావు జె.పవార్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చెడుపై మంచి విజయం సాధించిన రోజునే మనం విజయదశమి సంబరాలు జరుపుకుంటామని ది స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రావు జె పవార్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్లో శుక్రవారం విజయదశమి ముందస్తు సంబరాలు, బొమ్మల కొలువు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గాష్టమి, విజయదశమి పండుగల గురించి విద్యార్థులకు వివరించారు. కిండర్ గార్టెన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పూజా కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో రామనాథపురం ఎమ్మెల్యే

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారిని తమిళనాడులోని రామనాథపురం డిఎంకె ఎమ్మెల్యే ఖాదర్ బచ్చ ముత్తు రామలింగం శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు.

చంద్రబాబుకు ఏమైనా జరిగితే జగన్ దే బాధ్యత: బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాజమండ్రి కేంద్ర కారాగారంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి హెచ్చరించారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని రెండు, మూడవ వార్డుల పరిధిలో శుక్రవారం ఆమె 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు. చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును ఎలా వేధిస్తున్నారో ప్రజలు గమనించాలని రిషితారెడ్డి కోరారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, మిన్నల రవి, చెంచయ్యనాయుడు, దశరథాచారి, కంఠా రమేష్, చక్రాల ఉష, సన్నీ, చల్లా గోవిందు, కాసరం రమేష్, వజ్రం కిషోర్, కయ్యూరి దిలీప్ పాల్గొన్నారు.

స్విమ్స్ లో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) - మెడికల్ అంకాలజి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ అంకాలజి ఓపి బ్లాక్ నందు బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం ను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మెడికల్ అంకాలజీ విభాగాధిపతి భార్గవి ప్రారంభించారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను క్యాన్సర్ అవగాహన నెలగా గుర్తించడం జరుగుతుందని. దీని లక్ష్యం బ్రెస్ట్ క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడిన రోగులకు మద్దతుగా నిలబడి వారికి మనోధైర్యం కల్పించడమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్ గా ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు గా ప్రకటించారని తెలియజేశారు.మెడికల్ అంకాలజి విభాగాధిపతి డా? భార్గవి గారు మాట్లాడుతూ... మహిళలు ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడి చనిపోడవడం జరుగుతుందని, దీనిని మొదటి దశలో గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేసుకొనే అవకాశం వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజి వైద్యులు డా.అద్వైత్, డా.రవితేజ, డా.ఆదిత్య, డా.కీర్తన, డా.మౌర్య రెడ్డి, డిప్యూటి డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, ఎ.డి.(పి.ఆర్) రాజశేఖర్, సోషల్ మీడియా ఇన్ చార్జ్ ప్రణయతేజ, మెడికల్ ఆంకాలజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పై దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయుడు కే.రమణయ్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య ఆధ్వర్యంలో తల్లిదండ్రులసమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల విద్యలో కీలకమైన అంశాలను వివరంచుకొనుటకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో అనుబంధం కలిగి ఉండాలన్నారు, వారి పిల్లల విద్యా పురోగతి గురించి చర్చించడానికి మరియు వారి పిల్లల అభ్యాస సామర్థ్యానికి ఎఫ్ 2 పరీక్షల విద్యార్థుల ప్రగతి గురించి తోడ్పడే వ్యూహాలను రూపొందించడానికి అవకాశం పొందుకావాలన్నారు. పిల్లలకు విజయవంతమైన విద్యా అనుభవాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. దసరా సెలవులలో విద్యార్థులు టీవీలు పై దృష్టి పెట్టుకుంటే ద్విచక్ర వాహనాలపై పరుగులు తీయకుండా, మొబైల్ ఫోనుకు అతుక్కుపోకుండా తల్లిదండ్రులు బహు జాగ్రత్తగా విద్యార్థులు పురోగతిపై దృష్టి పెట్టాలన్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాపరమైన పురోగతి, మరియు అభివృద్ధి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు సింగమాలరామయ్య, సాల్మన్ రాజ్, సుభాషిని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిద్దెల హరి ఆశలు నెరవేరేనా...?

నాలుగన్నరేళ్లుగా నిరీక్షణ-మిగిలింది ఇక ఐదు నెలలే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, ఆప్కో మాజీ డైరెక్టరు మిద్దెల హరి ఆశలు ఎపుడు నెరవేరుతాయో...? అదిగో ఇదిగో అంటూనే నాలుగన్నరేళ్లు గడిపేశారు. మిద్దెల హరి అసంతృప్తి వ్యక్తం చేసినపుడల్లా ముఖ్యమంత్రి జగన్ వద్దకు తీసుకెళ్లడం... మంచి నామినేటెడ్ పదవి ఇస్తామని ఆశ చూపడం ఆ తరువాత మొండి చెయ్యి చూపడం వైసీపీ నేతలు అలవాటుగా మార్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఇక కేవలం ఐదు నెలలు మాత్రమే ఉన్నందున... విజయదశమి లోపే బీసీ నేత మిద్దెల హరికి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇస్తారని ఆయన అనుచరులు ధీమాగా ఉన్నారు. ఇందులో ఎంత నిజం ఉందో హామీ ఇచ్చిన నేతలకే తెలియాలి.శ్రీకాళహస్తికి చెందిన మిద్దెల హరి వైసీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఇంతకు తెలుగుదేశం హయాంలో ఈయన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆప్కో డైరెక్టరుగా... శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఫ్లోర్ లీడరుగా పని చేశారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆ పార్టీకి శ్రీకాళహస్తిలో జవసత్వాలు నింపిన వ్యక్తుల్లో మిద్దెల హరి మొదటి వరుసలో ఉంటారు. పార్టీ కోసం ఈయన రూ.కోట్లు ఖర్చు చేశారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డి విజయానికి ఎంతో కృషి చేశారు. కొంతమంది నేతలు డబ్బు తీసుకుని వైసీపీ కోసం పని చేస్తే... మిద్దెల హరి మాత్రం పార్టీ కోసం తన సొంత నిధులు ఖర్చు చేశారు. వైసీపీ అధికారంలోకి వస్తే తనకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశించారు. అయితే ఆయన ఆశలు అడియాశలయ్యాయి. ఏ కారణంగానో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి, మిద్దెల హరికి మధ్య కొంతకాలం పాటు రాజకీయంగా దూరం పెరిగింది. దీంతో మిద్దెల హరికి నామినేటె పదవి దక్కలేదు. ఒక దశలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవికి మిద్దెల హరి పేరు వైసీపీ అధిష్టానం పరిశీలించింది. అయితే స్థానిక సామాజిక సమీకరణలతో ఈ పదవి అంజూరు తారక శ్రీనివాసులును వరించింది. దీంతో మిద్దెల హరి మరింత అసంతృప్తికి గురయ్యారు. అధిష్టానం తన సేవలను గుర్తించనందున వైసీపీకి రాజీనామా ఇస్తానని ప్రకటించారు. ఇందుకోసం డైడ్ లైను కూడా పెట్టారు. ఇంతలో రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి స్పందించారు. మిద్దెల హరిని బుజ్జగించారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్దకు తీసుకెళ్లారు. ఆయనతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయించారు. త్వరలోనే ఆప్కో ఛైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. మిద్దెల హరికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కొన్ని రోజులకే ఈ పదవిని మంగళగిరి ప్రాంతానికి చెందిన ఓ నేత తన్నుకు పోయారు. దీంతో మిద్దెల హరికి ఈ పదవి దూరమైంది. అయినా శాసనమండలి ఎన్నికల తరువాత రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పిస్తామని మిద్దెల హరికి ఆ పార్టీ నేతలు ఆశ చూపారు. శాసనమండలి ఎన్నికల సమయంలో శ్రీకాళహస్తి బాధ్యతలు కూడా మిద్దెల హరికి అప్పగించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నామినేటెడ్ పదవి తప్పనిసరిగా ఇస్తామని చెప్పారు. ఈ ఎన్నికలు ముగిసి ఆరు మాసాలు దాటి పోయాయి. అయినా ఇంతవరకు మిద్దెల హరికి నామినేటెడ్ పదవి ఇవ్వలేదు, ఇదే విషయాన్ని ఆయన రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వద్ద ఇటీవల మళ్లీ ప్రస్తావించారు. తనకు తగిన గుర్తింపు ఇచ్చి న్యాయం చేయాలని వారిని కోరారు. దీంతో వారు స్పందించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి విజయదశమిలోగా రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాకు చెందిన ఓ నేత పదవీ కాలం ముగుస్తుందని... ఆ పదవి మిద్దెల హరికి కేటాయిస్తామని వారు భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలి :కలెక్టర్

జిల్లాలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధం నిషేధం 2013 చట్టం ను సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి

విశాలాంధ్ర - తిరుపతి : పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు, నిరోధం నిషేధం 2013 చట్టం ను ఖచ్చితంగా 100 శాతం అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధూ నిషేధం 2013 చట్టం అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు పని చేసే అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో .. మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, నిరోధం నిషేధం 2013 చట్టం గురించి అవగాహన కల్పిస్తూ ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు అయ్యేలా చూడాలని తెలిపారు. పనిచేసే ప్రదేశంలో మహిళల ప్రమేయం పెరగడం వలన లైంగిక వేధింపు కేసులు కూడా క్రమంగా పెరగడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయంలో ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. ఇంటర్నల్ ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు మహిళల సమస్యలకు పరిష్కారం చూపవచ్చని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో పని చేస్తున్న మహిళలకు లైంగిక వేధింపులు తలెత్తినప్పుడు ఎలా చెప్పాలి తెలియని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అలాంటి వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రైతు భరోసా కొసరం రైతులు పేర్లు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నందుగల వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయం నందు వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు అధ్యక్షులుగా మంద దేవేందర్ రెడ్డి వహించగా వ్యవసాయ అధికారులు వ్యవసాయ సహాయ సంచాలకులు అనిత పలు అంశాలను తెలియజేశారు. ప్రధానంగా ఈనెల 15వ తేదీ లోపు దొరవారిసత్రం తడ సూళ్లూరుపేట మండలాల నందు గల రైతులు రైతు భరోసా నమోదు కానీ ఎడల వాళ్లు ప్రధానంగా వారి వద్ద గల అగ్రిమెంట్ పత్రాలను కానీ లేదా వన్ బి అడంగల్ ను కానీ తీసుకొని రైతు భరిసా కేంద్రాలలో వారి పేరు ను నమోదు చేసుకోవాలని కౌలు రైతులు కూడా వారి యొక్క పేరును ఆయా రైతు బరోసాస కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయ అధికారులను కలిసి వారి పేరును నమోదు చేసుకోవాలని ప్రధానంగా ఈ కార్యక్రమంలో తెలియజేశారు. వ్యవసాయ డీలర్లతో సమావేశం అనంతరం సూళ్లూరుపేట తడ దొరవారి సత్రం మండలాల వ్యవసాయ డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశము నందు ఏడి గుమ్మడి అనిత మాట్లాడుతూ రబీ సీజన్ రనుండడం తో డీలర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు కానీ పురుగుమందులను కానీ విత్త విత్తనాలను కానీ ఇవ్వాలని అవసరానికి మించి ఇవ్వకూడదని అలాగే ప్రతి రైతు వద్ద నుండి వారి యొక్క పొలం పట్టాదార పాసు పుస్తకాలను తీసుకొని చూసిన తర్వాతే తగినంత మేరకు పురుగు మందు ఎరువు మందులు విత్తనాలు ఇవ్వవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఎందుకంటే ముందస్తుగానే రైతులు అధిక మొత్తంలో ఎరువులు తీసుకుని వెళ్లి వారి వద్ద నిల్వ చేసుకోవడం వల్ల వారి వెనక వచ్చేటువంటి రైతులకు ఎరువులు గాని పురుగుమందులు గాని విత్తనాలు కానీ అందుబాటులో ఉండటం లేదని ఆ తర్వాత ఆలస్యంగా వచ్చినప్పుడు వారికి ఇబ్బందికరంగా ఉంటుందని కనుక ఇది రైతులు కూడా అర్థం చేసుకోవాలని అయితే అవసరమైనటు వంటి మేరకు మాత్రమే ఎరువులు పురుగు మందులు విత్తనాలు కొనుగోలు చేసుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు. అలాగే పురుగు మందు రైతులు ప్రతి డీలర్ కూడా రైతు కొనుగోలు చేసినటువంటి వస్తువుకు విత్తనాలకు పురుగుమందులకు మరియు ఎరువులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఇది దృష్టిలో పెట్టుకొని డీలర్లు వ్యవహరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట వ్యవసాయ అధికారిని నంది మండలం కవిత ,ఏఈఒ సుభాషిని తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

యధా జగన్ తదా వైసిపి క్యాడర్

ప్రశ్నించే వారిని వదిలిపెట్టక మట్టు బెడుతున్న వైసిపి -రఫిని కొట్టి చంపడం దుర్మార్గం

రాజకీయంగా అడ్డు తొలగించడానికి చేసిన హత్యగా భావించాలి -రాష్ట్రంలో లేని ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ

- రాష్ట్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ నవాజ్ షరీఫ్

విశాలాంధ్ర -రామచంద్రాపురం : మన పెద్దలు చెప్పినట్టు నేడు మన రాష్ట్రంలో యధా జగన్ యధా వైసీపీ క్యాడర్ అన్న చందాన అరాచకాలు జరుగుతున్నట్లు రాష్ట్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ నవాజ్ షరీఫ్ అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం ,అనుప్పల్లి పంచాయతీ ,బొప్పరాజు పల్లి గ్రామంలో ఇటీవల వైసిపి అనుచరుడు చేతిలో దెబ్బతిని మృతి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్ కుటుంబ సభ్యులను శుక్రవారం శాసనమండలి చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానితో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులను సంఘటన జరిగిన తీరును పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం వచ్చిన అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని, పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివించనున్నట్లు భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియా ముందు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రశ్నించిన వారిని వదిలిపెట్టక, కక్షపూరితంగా హత్యలు చేస్తున్నారని అందులో భాగంగానే మహమ్మద్ రఫీని కొట్టి చంపడం జరిగిందని, ఇది ముమ్మాటికి రాజకీయంగా అడ్డు తొలగించుకోవడానికి చేసిన హత్యగానే తాము భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడు రఫీ టిడిపిలో ఎంతో చురుకుగా ఉంటూ, ప్రస్తుతం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ,గతంలో మండల కోఆప్షన్ సభ్యుడిగా ప్రజల నుంచి ఎంతో ఆదరణ పొందుతుండటం ఓర్చుకోలేని వైసీపీ నాయకులు ఖాదరవల్లి ఎర్ర సాహెబ్ అతని కుమారుడు సిద్దిక్ ఇద్దరూ కలిసి రఫీని హత్య చేసినట్లు తెలుస్తుందన్నారు. ఈ విషయాన్ని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తెలుసుకుని తమను రఫీ కుటుంబాన్ని పరామర్శించి, భరోసా కల్పించమని పంపారని చెప్పారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నా అన్ని సమయాలలో కూడా కార్యకర్తల యోగక్షేమాల గురించి ఆలోచిస్తూ ఉంటారని వివరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ అనేవి లేవని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు లాంటి ఉన్నత వ్యక్తినే వదిలిపెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారంటే ,ఇక సామాన్యుడి పరిస్థితి వేరే చెప్పాల్సిన పని లేదన్నారు.సహజ వనరులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని, దోచుకున్న ఆ సొమ్ముతోనే ఓటర్లకు ఎరవేస్తున్నారని, ఇది ప్రజలందరూ అప్రమత్తంగా గమనించాలన్నారు. చంద్రబాబు నాయుడు తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు.టిడిపి జనసేన కూటమితో జగన్ లో వణుకు: రాష్ట్రంలో టిడిపి జనసేన కూటమితో జగన్ లో వణుకు ప్రారంభమైందని నవాజ్ షరీఫ్ అన్నారు. రెండు పార్టీలలో కొంతమంది తో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ కమిటీ ఎన్నికలలో అనుసరించవలసిన విధి విధానాలను చర్చించి నిర్ణయిస్తుందన్నారు. ప్రజలకు ఏమేమి చేయాలో మేనిఫెస్టో నందు ఉంచి ఎన్నికలలో ఘన విజయం సాధించడానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు వివరించారు. దొంగ ఓట్లతో విజయం సాధించాలన్న ధోరణిలో ఉన్న వైసీపీకి 2024 ఎన్నికలలో భంగపాటు తప్పదు అన్నారు. దొంగ ఓట్ల ప్రక్రియకు చంద్రగిరి రోల్ మోడల్ అని, ఇక్కడి నుంచే వైసిపి రాష్ట్రమంతా అమలు చేయటానికి చూస్తున్నదని, దీనిని తాము సమర్థవంతంగా తిప్పి కొడతామని తెలియజేశారు. దొంగ ఓట్ల ప్రక్రియకు చేయూతనందిస్తున్న ప్రభుత్వ అధికారులను గుర్తించామని, వారి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ,అవసరమైతే న్యాయవ్యవస్థకు అందించనున్నట్లు చెప్పారు.టీడీపి సానుభూతిపరుల ఓట్లను పలుచోట్లకు మార్పులు చేయటం తొలగించటం వంటి కార్యక్రమాలు మానుకోకపోతే సంబంధిత అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడుకి సుప్రీంకోర్టులో తప్పక న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు వైసీపీ నాయకుల ఒత్తిడితో సిఐడి అధికారులు కోర్టులకు కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఈ విషయాన్ని కోర్టులు కూడా గమనిస్తున్నాయని చెప్పారు ఆలస్యమైనా న్యాయదేవత చంద్రబాబు నాయుడుని కరుణిస్తుందన్నారు. ఇకపోతే రాజధాని మార్పు విషయం కోర్టు పరిధిలో ఉన్నదని ఒకవేళ మార్పు చేస్తే అది కోర్టు ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు శాసనసభ, శాసన మండలిలో బిల్లు పాస్ కాకుండా కేవలం ప్రజలను తప్పుదారి పట్టించడానికి రాజధానిని వైజాగ్ కు మారుస్తున్నట్లు చెబుతున్నట్లు గుర్తు చేశారు.జగన్ పాలనలో మైనారిటీలకు మనుగడ లేకుండా పోయింది: ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలా శాడిస్ట్ జగన్ పాలనలో రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ ల తో పాటు ముస్లిం మైనారిటీ సోదరులకు మనుగడ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయాలలో ఎదగటానికి సొంత బాబాయిని చంపించిన ఘనుడు జగన్ అని ఆరోపించారు.2024 ఎన్నికలలో టిడిపి భారీ మెజారిటీతో గెలవ బోతుందని ద్వేషించి చెప్పారు. దొంగ వోట్లతో గెలుస్తామని వైసిపి పగటి కలలతో భంగపడక తప్పదని హెచ్చరించారు. వైసిపి ప్రజలకు మేలు చేసే పార్టీ కాదని అది హత్యలు మానభంగాలు సాగించే హంతక కంపేని అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నానితోపాటు చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజాపీర్, పార్లమెంటరీ మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి సంధాని, మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, మునిరత్నం నాయుడు, పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు, నాయకులు ఉమాపతి నాయుడు, కోరా హరి ప్రసాద్, కొట్టే నరసింహ రెడ్డి, సురేంద్ర నాయుడు ,జేడిజగన్ ,రావిళ్ళ గిరిబాబు, మాజీ ఎంపీపీ బిందు మాధవి, బీసీ సెల్ జవ్వాది ప్రకాష్, టి ఎన్ టి యు సి బొడ్డుసోము రాయల్ , చెరుకూరి రవి,కోటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవా సదన్ ఎదురుగా లగేజి కౌంటర్లు ఏర్పాటు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్:తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు లగేజి, సెల్‌ఫోన్లు భద్రపరచుకునేందుకు తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ ఎదురుగా అదనంగా లగేజి కౌంటర్లు ఏర్పాటు చేశారు. తిరుమలలో జిఎన్‌సి, టిబిసి, పిఏసి-4 వద్ద లగేజి కౌంటర్లు ఉన్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం, వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండడంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పిఏసి-4 లగేజి కౌంటరును తాత్కాలికంగా మూసి వేశారు. వీరి సౌకర్యార్థం వరాహస్వామి విశ్రాంతి గృహాలకు ఎదురుగా, కల్యాణవేదిక వెనుకవైపు గల శ్రీవారి సేవాసదన్ ఎదురుగా విశాలమైన ప్రాంతంలో అదనంగా 3 లగేజి కౌంటర్లు ఏర్పాటు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయం నుండి వెలుపలికి వచ్చే భక్తులు, వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తులు సమీపంలో ఉన్న శ్రీవారి సేవా సదన్ ఎదురుగా గల కౌంటర్లలో లగేజి, సెల్‌ఫోన్లు పొందే అవకాశముంది. అక్టోబరు 19న గరుడ సేవ నాడు తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్లలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ద్విచక్ర వాహనాల రాకపోకలను టీటీడీ రద్దు చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరడమైనది.

సులభరీతిలో డిజిటల్ విద్య

విశాలాంధ్ర - గూడూరు : డెల్టా డిజిటల్ పబ్లికేషన్ వారిచే పిల్లలందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా డిజిటల్ విద్య బోధన అందుబాటులోకి వచ్చిందని ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని డెల్టా టీం డైరెక్టర్ మురళి నాయుడు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని జెమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం డెల్టా డిజిటల్ పబ్లికేషన్ విద్యాబోధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు బహుమతులు అందజేశారు.

ముక్కంటి ఆలయం వద్ద పాము హల్ చల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన భవనం వద్ద శుక్రవారం ఉదయం ఓ పాము (జెర్రిపోతు) హల్ చల్ చేసింది. ఆలయ పరిపాలన భవనం కింద భాగాన వీఐపీలు విశ్రాంతి తీసుకునే గది పక్కనే గల ఓ గదిలోకి ఈ పాము వెళ్లింది. దీంతో ఆలయ ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు. పాము గదిలోకి వెళ్లిన విషయం తెలుసుకుని పెద్ద సంఖ్యలో అక్కడ గుమి కూడారు. ఆ తరువాత కొంతమంది ఉద్యోగులు కలసి ఆ పామును చంపేశారు. దీంతో అక్కడ ఉన్న వారు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తానికి ఆలయ పరిపాలన భవనంలోనికి పాము రావడం కలకలం సృష్టించింది.

చంద్రబాబు అనారోగ్యం..

వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు వికృత చేష్టలు

ప్రజాదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు:పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు వికృతంగా ప్రవర్తించడం బాధాకరమని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పులివర్తి నాని అన్నారు. ఆయనకు సరైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ చెర్లోపల్లి సర్కిల్ దగ్గర నిరసన తెలిపారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి 34 రోజులుగా సెంట్రల్ జైల్లో ఉంచారని పులివర్తి నాని ఆరోపించారు. శుక్రవారం పార్టీ నేతలతో కలిసి తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి సర్కిల్ దగ్గర రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో తిరగనివ్వకుండా అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచిన విషయం అందరికి తెలిసిందేనన్నారు.చంద్రబాబుకు స్కిన్ ప్రాబ్లం ఉందని తెలిసీ కూడా వేడినీళ్లు ఇవ్వడం లేదని, ఆయన ఆరోగ్యంగా ఉండకూడదనే ఇవన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు.వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు హేళనగా మాట్లాడుతూ సోషియల్ మీడియాలో పోస్ట్ చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. 2024లో 60 నుంచి 70 శాతం వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అదే రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. హెల్త్ బులెటిన్ విడుదల చేయడానికి జైలు సూపరింటెండెంట్ కు అధికారం లేకున్నా ఎలా చేశారని ప్రశ్నించారు. వెంటనే చంద్రబాబు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి రూరల్ మండల ఈశ్వర్ రెడ్డి, బిరుదాల భాస్కర్ రెడ్డి, వెంకటేష్, ముని శేఖర్, పెరుగు భాస్కర్ రెడ్డి,దామినేటి నాగరాజు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుతమైన కార్యక్రమం

రాష్ట్ర మంత్రి ఆర్.కె రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని రాష్టంలో అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష నిజంగా చాలా అద్భుతమైన ఒక కార్యక్రమమని, దేశంలో ఎవరికి రాని గొప్ప ఆలోచన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష అని రాష్ట్ర మంత్రి శ్రీమతి ఆర్.కె రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. నగరి మండలం వికేఆర్ పురం గ్రామ సచివాలయం ల పరిధిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యంమవుతుందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మనసున్న నాయకుడని, తండ్రి లాగే ఈ రాష్ట్ర ప్రజలకి మంచి చేయాలని వారి కుటుంబ సభ్యుడిగా ఉంటూ వారిక అభివృద్ధికి సహకరించాలని కృషి చేస్తున్నారని చెప్పారు జగనన్న పాదయాత్ర చేసినప్పుడు ప్రతి మనిషి కష్టాన్ని విన్నాడు చూశాడు వాటిని దూరం చేయడం కోసం నేనున్నానంటూ భరోసా ఇచ్చి ప్రజలను లో తిరుగులేని ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య శ్రీ కింద 3300 జబ్బులకు చికిత్స చేస్తూ ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే కాకుండా పక్కనున్న తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో గాని ఆరోగ్యశ్రీ లో డిక్లేర్ చేసిన హాస్పిటల్స్ లో ఫ్రీగా కార్పొరేట్ వైద్యం చేస్తున్నట్లు చెప్పారు.ప్రతి కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉండాలని పెద్ద ఎత్తున వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చాలని జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో నగరి మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు మునిసిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు రాష్ట్ర డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు, అధికారులు వైస్సార్సీపీ నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై స్పందించిన సూపర్డెంట్

విశాలాంధ్ర-తిరుపతి: రుయా హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పై రుయా సూపర్డెంట్ ను ఏఐటియుసి ఆధ్వర్యంలో గల పారిశుద్ధ్య కార్మికుల కమిటీ నాయకత్వం వెళ్లి వినతి పత్రం సమర్పించి చర్చలు జరపడం జరిగింది .చర్చల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 549 ని "ఏ వన్ కాంట్రాక్టర్ "అమలు చేయుట లేదని 220 మంది పనిచేయాల్సిన చోట 90 మంది దగ్గర పనిచేస్తున్నారని కార్మికులపై అదనపు భారాన్ని మోపుతున్నారని. వారందరికీ కూడా ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం రెగ్యులర్గా అమలు పరచడం లేదని ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడానికి కావలసిన క్లీనింగ్ మెటీరియల్ కూడా సక్రమంగా సరఫరా చేయటం లేదని ఈ సమస్యలన్నింటినీ వెంటనే సూపర్డెంట్ గారు జోక్యం చేసుకొని కార్మికుల పక్షాన కార్మికులకు న్యాయం చేయాలి అని యూనియన్ నాయకులు కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన సూపర్డెంట్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు

సబ్‌ఎడిటర్ కావలెను
విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు
సంప్రదించవలసిన చిరునామా
ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న ప్రభుత్వం:ఉప ముఖ్యమంత్రి
చిత్తూరులో నూతన ఆర్డీవో భవనాన్ని ప్రారంభించిన మంత్రులు

విశాలాంధ్ర -చిత్తూరు: ఉద్యోగులు మంచి వాతావరణంలో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. శుక్రవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో నూతనంగా రూ. 2.25 కోట్లతో నిర్మించిన ఆర్డీఓ కార్యాలయ ప్రారంభోత్సవం, అలాగే విఆర్ఓ రెవిన్యూ అసోసియేషన్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భగనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్,చిత్తూరు ఎం ఎల్ ఏ ఆరణిశ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నదని, ఉద్యోగులు ప్రశాంత వాతావరణంలో పని చేయడానికి అవసరమైన అన్ని అవకాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉద్యోగులు కళ్ళులాంటి వారని, ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమంలో ఉద్యోగుల పాత్ర ఉంటుందన్నారు. చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ సేవలను పొందేందుకు ఆర్ డి ఓ కార్యాలమునకు రావడం జరుగుతుందని, మంచి వాతావరణం లో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడానికి నూతన భవన నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, డి ఆర్ ఓ రాజ శేఖర్, రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహా దారు జ్ఞానేంద్ర రెడ్డి, ఎపిఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ శాంతి, డిడి సోషల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, డిపిఓ లక్ష్మి, చిత్తూరు ఆర్డిఓ రేణుకా,జడ్పీ వైస్ చైర్మన్ ధ నుంజయ రెడ్డి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లు కిరణ్మయి, లక్ష్మీ ప్రసన్న, కలెక్టరేట్ ఏఓ కుల శేఖర్, తహసీల్దార్‌లు, రాష్ట్ర రెవిన్యూ సంఘం ఉపాధ్యక్షులు అమర్నాథ్, నగర డి ప్యూటీ మేయర్ లు రాజేష్ కుమార్ రెడ్డి, చంద్ర శేఖర్, విఆర్ఓల సంఘంజిల్లా అధ్యక్షులు బాలాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పద్మనాభం, నాయకులు పల్లె వేదు చంద్ర శేఖర్, పోకల అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు,రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నానికి అవకాశం - అభివృద్ధికి సోపానం
మీ ఇంటికి మీ పులివర్తి నానీ కార్యక్రమం లో పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - యర్రావారిపాలెం : యర్రావారి పాలెం మండలం లో మీ ఇంటికి మీ పులివర్తి నానీ కార్యక్రమంలో భాగంగా యర్రావారిపాలెం పంచాయితీ లో పర్యటిస్తున్న పులివర్తి సుధారెడ్డి ఇంటింటికి వెళ్లి నానికి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎంతో అభివృద్ధి చేసి కోట్లు ఖర్చుపెట్టామని చెపుతున్నప్పటికి ఆ జాడే కనపడటం లేదని సుధారెడ్డి విమర్శించారు. ప్రకృతికి అభివృద్ధి తోడైతే ఆదాయం పెరుగుతుందని సుధారెడ్డి తెలిపారు.దొంగఓట్లకు రోల్ మోడల్‌గా చంద్రగిరి నియోజకవర్గం మారిందని విమార్శించారు. ప్రజల సమస్యలు వింటూ నానిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు తీర్చి అభివృద్ధి చేస్తామని సుధారెడ్డి తెలిపారు. యర్రావారిపాలెం, బసిరెడ్డి గారిపల్లి, బేరిపల్లి, బందాకాడపల్లి, మేదరపల్లి లో ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారం లోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదల రక్ష

విశాలాంధ్ర - కార్వేటినగరం: జగనన్న ఆరోగ్య సురక్ష చరిత్రాత్మకమైనదిని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎంఎం విలాసం సచివాలయ పరిధిలోని ఎస్ఆర్ కండ్రిగ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో సర్పంచ్ పవన్, ఎంపీటీసీ దేశమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ సరైన సమయంలో వైద్యం అందక పోవడంతో పాటు, రక్తహీనత మూలంగా మరణాలు సంభవిస్తోందన్నారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు చందురాజు మాట్లాడుతూ ప్రజా రోగ్యమే ప్రభుత్వం లక్ష్యంగా భావిస్తొందని అన్నారు. అనంతరం శిభిరంలో అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ని ఎంపీపీ సందర్శించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ. మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన మురళీ, ప్రత్యేక అధికారి త్రిశూల్, వైద్యాధికారులు డాక్టర్ గోపినాధ్.డాక్టర్ కృతి, డాక్టర్ మురళీ, కార్యదర్శులు జయప్రకాష్, హేమాద్రి, సచివాలు సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆరోగ్య కేంద్ర భవనాలను ప్రారంభించిన: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు:రూరల్ మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలో సుమారు 2 కోట్ల 5 లక్షల 98 వేల రూపాయలతో నిర్మించబడిన వైయస్సార్ రైతు భరోసా కేంద్ర భవనాలు, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య కేంద్ర భవనాలు, గ్రామ సచివాలయ భవనం, సీసీ రోడ్లు, నాడు నేడు క్రింద పాఠశాల భవనాలను నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి ప్రారంభించారు. టి.వడ్దురు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టి పూర్తి చేసిన పనులను రైతు భరోసా కేంద్రం, వైస్సార్ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. పెంగరగుంట సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమములో చేపట్టి పూర్తి చేసిన పనులను నాడు నేడు జడ్పీహెచ్ఎస్ భవనము ప్రారంభించడం జరిగింది. కరిడిమడుగు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమములో చేపట్టి పూర్తి చేసిన పనులను గ్రామ సచివాలయ భవనము ప్రారంభించడం జరిగింది. జర్రావారిపల్లి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమములో చేపట్టి పూర్తి చేసిన పనులను దొడ్డిపల్లి నందు నాడు నేడు జడ్పీహెచ్ఎస్ భవనము ప్రారంభించడం జరిగింది.కుర్మాయి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమములో చేపట్టి పూర్తి చేసిన పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి చేతకాదు అబద్దాలు చెప్పడం అరెస్టులు చేయడం తెలుసా

ఇంటింటికి తెలుగుదేశంలో మాజీ మంత్రి చురకలు

విశాలాంధ్ర -పెద్దపంజాణి : వైకాపా ప్రజా ప్రతినిధులకు అభివృద్ధి చేయడం చేతకాదు గాని అబద్దాలు చెప్పడం అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయించడం మాత్రం బాగా తెలుసా అని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి చురకలంటించారు పెద్దపంజాణి మండలంలో గత మూడు రోజులుగా మాజీ మంత్రి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తు నారు శుక్రవారం రాజు పల్లి, కరసనపల్లి, మాదనపల్లి పంచాయతీల పరిధిలో పర్యటించారు ఈ సందర్భంగా కత్తర్లపల్లి గ్రామంలో గ్రామస్తులు అభివృద్ధిపై అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆయన ప్రసంగించారు అభివృద్ధిపై వైకాపా ప్రజా ప్రతినిధులు నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అవి పూర్తిగా అవాస్తవమన్నారు ప్రతి పక్షం పై పడి ఏడవడం కంటే అభివృద్ధి పై దృష్టి పెట్టి ఉంటే బాగుండేదని నాలుగున్నరేళ్లలో వైకాపా చేసిన అభివృద్ధి ఏందో ప్రజలకు తెలియంది కాదన్నారు అక్రమాలు దౌర్జన్యాలు అరెస్టులు కేసులు ఇవే వారి అజెండాగా పాలన సాగిందని ఆయన విమర్శించారు ప్రజలకు ఏదైనా మంచి జరిగింది అని అంటే అది కేవలం టీడీపీ ప్రభుత్వంలోనేనని కాబట్టి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమాల్లో మండల నాయకులతో పాటు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

చంద్రబాబు నాయుడుకి మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్ ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం తదితరులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని దీనిపై తాము న్యాయపోరాటం కొనసాగిస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా చంద్రబాబు అనారోగ్యంతో బాధపడుతున్నారని వెంటనే ప్రభుత్వం కల్పించుకొని చంద్రబాబు నాయుడుకి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మునిరాజులు యాదవ్ కోదండ రెడ్డి వెంకటేష్ యాదవ్ జయప్రకాష్ దీపక్ కుమార్ బాబు రెడ్డి రాజేంద్ర శెట్టి నటరాజ మొదలి జాన్ ల తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేసిన ముఖ్యమంత్రికి రుణపడి ఉండాలి: పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని గూడూరు పల్లి గ్రామ సమీపన నిర్మాణమైన టిడుకో జగనన్న ఇండ్ల గృహప్రవేశ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్ముహన్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో నారాయణ, తాసిల్దార్ సీతా రామ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ విద్యుత్ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని నూతన గృహప్రవేశ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 30 లక్షల మంది మహిళలకు ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ పట్టాలు ఇవ్వకుండా చంద్రబాబు నాయుడు కేసులు వేస్తూ ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో 73 వేల ఇల్లు మంజూరు అయితే సుమారు 45 వేల ఇల్లు పూర్తి కావడంతో వాటికి గృహప్రవేశం చేయించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణాల్లో చిత్తూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం చాలా సంతోషకర మన్నారు. దీనికోసం పనిచేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పుంగనూరులో టిడుకో ఇళ్ళ నిర్మాణం జరిగితే 1536 ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఈ జగనన్న కాలనీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు అందించాలన్నారు. పేదలకు సొంతింటి కల సహకారం చేసిన ముఖ్యమంత్రికి వారంతా రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప పలమనేరు ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ షన్ మోహన్, మున్సిపల్ చైర్మన్ హలీం భాష, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు జింక చలపతి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి, జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం, ముడ చైర్మన్ వెంకట్ రెడ్డి, యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ,బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి, జడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగారపు జయరాం, రూరల్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి చెంగారెడ్డి, పార్టీ యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి , మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషాకౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల సహకారం ముఖ్యం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- విద్యార్థుల విద్య ప్రగతిలో తల్లిదండ్రుల సహకారం ముఖ్యమని హెచ్ఎం శ్రీవాణి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ఇళ్ల వద్ద తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని వారి క్రమశిక్షణలో భాగస్వామ్యులు కావాలని అన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు అనంతరం ప్రగతుల వారీగా విద్యార్థుల ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ ఉపాధ్యాయులు వేణుగోపాల్ ,వెంకట సిద్దులు, రాజేంద్ర, వెంకట రమణారెడ్డి, స్నేహమాలిని, పద్మ వేణి, రహమత్ బాషా, హనీఫ్ ,శివరాజ్, మోహన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మానసికారోగ్యాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం పీ.ఈ.ఎస్ వైద్య కళాశాల అర్బన్ హెల్త్ సెంటర్ వారి చే ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా స్ప్రాయిబర్ డైనమిక్స్ కంపెనీ, కుప్పం నందు మానసికారోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం ను డా. సుధారాణి వారి సారథ్యం లో నిర్వహించినట్లు యాజమాన్యం తెలిపారు. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలంటే దీన్ని చర్యలో భాగంగా వ్యాయామన్ని చేయాలని, సమతుల్యమైనటువంటి ఆహారాన్ని తీసుకోవాలని స్ప్రాయిబర్ డైనమిక్స్ కంపెనీ సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా మనసు కవితడిని ఎలా తట్టుకోవాలన్నటువంటి సూచనలను వారు తెలియజేయడం జరిగిందని స్ప్రాయిబర్ డైనమిక్స్ కంపెనీ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలోస్ప్రాయిబర్ డైనమిక్స్ కంపెనీ సిబ్బంది, పీ.ఈ.ఎస్ వైద్య కళాశాల, పీ.ఈ.ఎస్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ శుక్రవారం చిత్తూరు నగరంలో పలు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఉపాధ్యాయులను ప్రశ్నించి గడగడ లాడించారు.చిత్తూరులో వరదప్పా నాయుడు మునిసిపల్ పాటశాల, సంతపేట పాఠశాలను తనిఖీ చేశారు. పేద పిల్లలు చదివే పాఠశాలలో ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. అలాగే తరగతుల్లో విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పట్ల చులకన భావం చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చించారు. ఈ సందర్భంగా నిర్ణీత కాలంలో సిలబస్ పూర్తి చేయాలని మార్కులు జాబితాను అప్లోడ్ చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు తరచూ పాఠశాలను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని సూచించారు.

చంద్రగిరి సమగ్ర అభివృద్దే మా లక్ష్యం
తుడా చైర్మన్ : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తమ కుటుంబ లక్ష్యమని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని పెద్దగోర్పాడు గ్రామపంచాయతీలో మోహిత్ రెడ్డి గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దగోర్పాడు, పెద్ద గోర్పాడు హరిజన వాడ, బావి రాగాన్న చెరువు, సింగారెడ్డిపల్లి లలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగోర్పాడు గ్రామపంచాయతీ పరిధిలో 3.81 కోట్లతో . సిసి రోడ్లు, డ్రైనేజీలు, సమావేశ మందిరాలు, యోగ కేంద్రాలు నాడు నేడు కింద పాఠశాలలు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో రాష్ట్రంలోని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా చూడాలని ప్రజలను కోరారు. పెద్ద గొర్పాడు హరిజనవాడలో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురావడంతో విద్యుత్ శాఖ ఎస్ఇతో ఫోన్లో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్యం పాలసీ పై సిబిఐ విచారణ స్వాగతిస్తాం
ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

విశాలాంధ్ర -చిత్తూరు: మద్యం పాలసీ పై సిబిఐ విచారణను స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపాన నిషేధం పై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటన చేసినప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విమర్శించారని,చంద్రబాబు ప్రభుత్వం వస్తే మద్యపాన నిషేధం చేస్తామని ప్రకటించమనండి కచ్చితంగా మేము చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేయాలని సంకల్పంతో మద్యం ధరలు పెంచితే ప్రతిపక్ష నేత రాద్ధాంతం చేశారన్నారు.మద్యం పాలసీలపై బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి కోరిన సిబిఐ విచారణను స్వాగతిస్తున్నట్లు చెప్పారు.గత చంద్రబాబు ప్రభుత్వంలో మద్యం పాలసీల పైన కూడా సిబిఐ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-గుడుపల్లి : గుడిపల్లి మండల పరిధిలోని రాళ్ల గంగమ్మ దేవాలయం నందు జగనన్నకు చెబుదాము కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,మరియు అన్ని శాఖల అధికారులు, ప్రజలు వారి సమస్యలను అర్జుల ద్వారా సమర్పించారు. ఈ అర్జీలను 15 రోజుల్లోపు పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గుర్రప్ప,ఎంపీడీవో తాజ్ మస్రుర్,మరియు ఎంపీపీ వరలక్ష్మి,జడ్పిటిసి కృష్ణమూర్తి మరియు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

పాఠశాల పనులను సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల పాత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పి సీఈవో ప్రభాకర్ రెడ్డి అన్నారు. పులిచెర్లలో శుక్రవారం ఆయన తాత్కాలిక భవన నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థినీలకు అన్ని మౌలిక వసతులు ఉండేలా పనులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం పులిచెర్లలో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ నూతన సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి ,మంత్రి పెద్దిరెడ్డి పిఏ మునితుకారం, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఏవో సుగుణమ్మ, జే .ఏ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా భాస్కర్

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పోటుగారి భాస్కర్ ను నియమిస్తూ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాలు జారీ చేశారు. గంగాధర నెల్లూరు నియోజవర్గం వెదురుకుప్పం మండలానికి చెందిన పోటుగారి భాస్కర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని పిసిసి అధ్యక్షులు ఆయనను చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమించారు . చిత్తూరు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా టిక్కిరాయలను నియమించారు. టిక్కీ రాయల్ చిత్తూరు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వరుసుగా నాలుగో పర్యాయం ఎంపిక కావడం విశేషం.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ రాయలసీమ జోన్ చైర్మన్ గా నియమితులైన కే.వి.చౌదరిని తిరుపతి కలెక్టర్ వెంకట రమణా రెడ్డి సన్మానించారు. ఈమేరకు శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనను కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ తిరుపతి అధ్యక్షులు కె.వి.చౌదరికి కలెక్టర్ అభినందనలు చెప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని పలు వ్యాపార సంఘాల ప్రతినిధులు కలెక్టర్ ను మర్యాద పూర్వకముగా కలిసి సభ్య సంఘాలను, జిల్లాలోని ముఖ్యమైన సలహా కమిటీలలో నియమించమని విన్నవించారు. అందుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు ఇవ్వండి, పరిశీలించి నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ వైస్ చైర్మన్ కొల్లి రఘురామిరెడ్డి, ఏపీ ఛాంబర్ రిటైల్ కమిటీ వైస్ చైర్మన్ పి.మధుసుధన్ రావు, ఏపీ ఛాంబర్ డైరెక్టర్ రజితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ప్రత్యేక దర్శన టికెట్లు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రూ.200/- ప్రత్యేక దర్శన టికెట్లను భక్తులు బుక్ చేసుకునేందుకు వీలుగా టీటీడీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. స్లాట్ల వారీగా గంటకు 200 టికెట్ల చొప్పున రోజుకు దాదాపు 2 వేల టికెట్లను భక్తులు బుక్ చేసుకోవచ్చు.ఆన్‌లైన్‌లో ఈ టికెట్లు బుక్ చేసుకుని వచ్చే భక్తులను సుపథం ప్రవేశమార్గంలో దర్శనానికి అనుమతిస్తారు. అనంతరం ఒక లడ్డూను ఉచితంగా అందజేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లోటికెట్లను బుక్ చేసుకోవచ్చు.

అంగరంగ వైభవంగా దసరా సంబరాలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణం నందు శ్రీ చైతన్య పాఠశాలలో దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు దుర్గాదేవి, అవతారాలు. బాల త్రిపుర సుందరి, గాయత్రీ దేవి మహిషాసురమర్ధని, రాజేశ్వరి దేవి ఇలా వేషధారణ ధరించి పాఠశాల ఆవరణాన్ని దేవాలయంలో అలంకరించారు. నృత్యాలు చేసి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విద్యార్థులను, అలరించారు ఈ సందర్భంగా పాఠశాల ఏ.జి.యం సురేష్ విద్యార్థులను ఉద్దేశించి చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థుల దశలోని అలవర్చుకోవాలి అని తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వి.శరవణ మాట్లాడుతూ దసరా జరుపుకోవడానికి గల కారణాన్ని మహిషాసుర మర్దిని గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ యం జ్యోతి, ప్రైమరీ ఇంచార్జ్ ఎ జ్యోతి హై స్కూల్ డీన్ యం మోహన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీనరసింహ హైస్కూల్లో ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్థానిక లక్ష్మీనరసింహ ఉన్నత పాఠశాలలో శుక్రం ఘనంగా ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. నరసింహ విద్యార్థులు కరస్పాండెంట్, డైరెక్టర్లు ప్రతి కార్యక్రమం నిర్వహించారు. విజయదశమి ప్రాముఖ్యతల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 9 మహాశక్తుల అవతారాలు ధరించి పలువురని ఆకట్టుకుంది. విద్యార్థుల చేత నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దిలీప్ కుమార్, డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమణ, పురుషోత్తం,హెచ్ఎం మహేశ్వర రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుని ఇంట విషాదం
మోహిత్ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సచివాలయం కన్వీనర్ భాను ప్రసాద్ ఇంట విషాదం నెలకొంది. గురువారం రాత్రి భానుప్రసాద్ తండ్రి ముని రత్నం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం ఉట్లవారిపల్లి హరిజనవాడలోని భాను ప్రసాద్ నివాసానికి వెళ్లి మునిరత్నం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మోహిత్ రెడ్డి తో పాటు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పాకాల : 132కెవి సబ్ స్టేషన్లో మరమత్తులు జరుగుతున్న కారణంగా పాకాల, పులిచర్ల మండలాల పరిధిలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండబోదని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని పాకాల డిఇ ఇ నరేంద్ర తెలిపారు.

డెంగ్యూతో మహిళ మృతి

విశాలాంధ్ర - కార్వేటినగరం: డెంగ్యూ లక్షణాలతో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఈదువారిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఈదువారి పల్లి గ్రామానికి చెందిన సీ.ఉష (37) గత కొన్ని రోజులుగా అయితే తగ్గక అనారోగ్యంతో బాధపడుతూ ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. వారు డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి వైద్య సేవలు అందించారు. తిరుతణిలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందింది.అప్పటికీ తగ్గక పోవడంతో చెన్నైలో చికిత్స పొందేందుకు ప్రైవేటు వాహనంలో వెళ్లుతుండగా మార్గంలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాద్‌ను వివరణ కోరగా మృతురాలు ఉష వైద్య పరీక్షలు చేసిన రికార్డులను పరిశీలించగా ఆమెకు ప్లేట్‌లెట్‌లు సాధారణంగా ఉన్నట్లు రికార్డులో ఉందని, ప్రైవేటు వైద్యులు ర్యాఫిడ్ టెస్టులు చేయడం వల్ల డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు చూపిందని ఆ గ్రామంలో ఎవరికి డెంగ్యూ జ్వరం లేదని వివరించారు. మృతి చెందిన ఉష కుటుంబాన్ని పరామర్శించి మంత్రిఈదువారి పల్లి గ్రామానికి చెందిన ఉష(37) అనారోగ్యంతో మృతి చెందిన సమాచారాన్ని అందుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళ త్తూరు నారాయణస్వామి గ్రామానికి వెళ్లి ఉష మృత దేహంపై పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, ధనంజయవర్మ, గాంధీ, రాజగోపాల్రెడ్డి, ఎంపీటీసీ మురగయ్య, ఉప సర్పంచ్ మోహన్ పలువురు ఉన్నారు.

సునీల్ కుమార్ రెడ్డికి డాక్టరేట్

విశాలాంధ్ర-సదుం: సదుం మండలం గొంగివారి పల్లి గ్రామానికి చెందిన అంకిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి ప్రతిష్టాత్మక సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారు శుక్రవారం నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సుమారు ఏడు సంవత్సరాల పాటు "చిత్తూరు జిల్లా కల్పనా సాహిత్యం (నవల,కథానిక) - వస్తు, రూప విశ్లేషణ" అనే అంశంపై ఆచార్య తుమ్మల రామకృష్ణ గారి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. అలాగే చిత్తూరు జిల్లా కల్పనా సాహిత్యంలో వస్తున్న వైవిధ్యతలను తన పరిశోధనలో సోదాహరణంగా వివరిస్తూ లోతైన పరిశోధనను చేశారు. ఈ పరిశోధనకు గాను సునీల్ కుమార్ రెడ్డికి హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది ఈ స్నాతకోత్సవంలో హెచ్‌సియు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు, ఛాన్సలర్ మాజీ హైకోర్టు జడ్జి ఎల్ నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై, యుజిసి చైర్మన్ ఆచార్య ఎం జగదీష్ కుమార్ ఈ డాక్టరేట్ పట్టాల ప్రధానోత్సవంలో పాల్గొన్నారు. డాక్టరేట్ రావడంపై హెచ్‌సియూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య పి రాములు, ఇతర అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి నుండి వైకాపాలో చేరిక

విశాలాంధ్ర-పలమనేరు: నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం నిడిగుంట గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి తేదేపా నుండి వైకాపాలోకి పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ సమక్షంలో పార్టీలోకి చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

బంగారు పతకం సాధించిన పోలీస్ డాగ్

విశాలాంధ్ర- చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ విజయవాడ వారు మంగళగిరిలోని సి టి సి లో బేసిక్ కానైన్ అండ్ కెనైన్ శిక్షణ పొందిన ట్రైనింగ్ పోలీసు డాగ్స్ కు , వాటి హ్యాండ్లర్ కు నిర్వహించిన మిడ్ టర్మ్ పరీక్షలలో చిత్తూరు జిల్లా కు చెందిన డాగ్ ఇందు గోల్డ్ మెడల్ సాధించింది. దాని హ్యాండ్లర్ అయిన .అప్సర్ బాష, కు మొదటి స్థానం సాధించారు. పలు విభాగాల జరిగిన పోటీల్లో చిత్తూరు పోలీస్ డాగ్ ఇందు విశేష ప్రతిభ కనబరిచింది. ఈ గోల్డ్ మెడల్ ను రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత మంగళగిరిలో అందజేశారు. విజయవాడ లో నిర్వహించిన ఎక్స్‌ప్లోజివ్ విభాగంలో చిత్తూరు జిల్లాకు చెందిన డాగ్ రోసి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి పోలీస్ జాగిలాలతోపాటు వాటి శిక్షకులైన దినకర్ అప్సర్ బాషలను అభినందించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

భక్తుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు

-ముక్కంటి ఆలయ ఈవో కేవీ సాగర్ బాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భక్తుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయంలో జరిగే పూజలు, ఆలయం లోపల వైదిక, ఇతర సిబ్బంది ఎవరూ వసూళ్లు చేయరాదన్నారు. దక్షిణ పేరుతో కానీ ఇతర మొత్తాలు కానీ భక్తుల నుంచి వసూలు చేస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. సెల్ ఫోన్ కౌంటర్ల నుంచి నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయని ఇకపై ఎవరైనా ఈ నిబంధన ఉల్లంఘించి అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఈవో కేవీ సాగర్ బాబు హెచ్చరించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. దళారీలు ఎవరైనా వస్తే పోలీసులకు అప్పగించాలన్నారు. ఇక ఆలయంలో క్యూ లైన్లను సరిగా నిర్వహించాలన్నారు. మహాలయ అమవాస్య, ఆదివారం, సోమవారం రోజులలో భక్తులు ఆలయానికి అధికంగా వచ్చే సందర్భాలలో కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయిస్తామన్నారు. అన్నదానం నిర్వహణ సరిగా చేయాలన్నారు. ప్రసాదాలు సకాలంలో అందుబాటులో ఉంచాలన్నారు. ఆలయంలో క్యూ లైన్స్ ను సరిగా నిర్వహించి భక్తులందరికీ సకాలంలో దర్శనం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రత్యేక లోక్అదాలత్‌ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ నెల 21న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఇన్సూరెన్స్ రికవరీ సమస్యలు, రెవిన్యూ కేసులు, ఎల్ఏఓపీ (భూమి కబ్జా) కేసులు సంబంధించి మాత్రమే జరుగుతాయని, కావున ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ని విజయవంతం చేయాలని న్యాయమూర్తులు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులను కోరారు. పట్టణంలోని కోర్టు సముదాయంలో ఇన్సూరెన్సీ కంపెనీ అధికారులు, న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీతో న్యాయమూర్తులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం చేయాలని, అలాగే ఇన్సూరెన్స్ రికవరీ సమస్యలు, రెవిన్యూ కేసులు, ఎల్ఏఓపీ (భూమి కబ్జా) కేసులు సంబంధించి మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసుల నుంచి ఉపశమనం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్ కి కోర్టులో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసుల్లో కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో వాటిని రాజమార్గంలో పరిష్కరించడానికి సమిష్టి కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్, శ్రీకాళహస్తిసివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, వివిధ ఇన్సూరెన్సీ కంపెనీ అధికారులు, న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

రుయా పారిశుధ్య కార్మికులు ఏఐటీయూసీలో చేరిక

విశాలాంధ్ర - తిరుపతి: రాజీలేని పోరాటాలు చేస్తూ కార్మికులకు అందుబాటులో ఉన్నందునే మేము ఏఐటీయూసీ లో చేరామన్న కార్మికులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ. నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి.. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహేంద్ర, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ నాయకులు. గిరిబాబు, సుబ్రమణ్యం సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్మికులకు అందుబాటులో ఉంటూ ఏ ఒక్కరికి సమస్య వచ్చినా పరిష్కారం అయ్యేంతవరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం కావాలి అంటే ఏఐటియుసి లో ఉంటేనే పరిష్కారం అవుతాయి అని భావించి చేరామని వారు అన్నారు.ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా (ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి)ఎన్ డి రవి, గౌరవ సలహాదారులుగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం, కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పార్వతి, మురళి, వెంకటలక్ష్మి నాయకులుగా రోజా, మురళీ, కృష్ణవేణి, జ్యోతి, వెంకటలక్ష్మి, రేణుక, మరియు కమిటీ సభ్యులుగా 13 మందిని ఎన్నుకున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు సంజీవిని లాంటిది

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బడుగు బలహీన వర్గాల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష సంజీవిని లాంటిది వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు పేర్కొన్నారు. వేదాల శ్రీనివాసపురం సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీడీవో డి నరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జీవన కొనసాగిస్తున్న పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గడపకు వెళ్లి జల్లెడ పట్టి రోగులను గుర్తించి ప్రత్యేకమైన వైద్యులపర్యవేక్షణలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాటూరు ఎంపిటిసి రవి ఎంపీడీ నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ దివాకర్, మండల సచివాలయ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, సురుట పల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ పాల్, అంకయ్య, వైఎస్ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బృందం తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర- నాయుడుపేట : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వేణుంబాక విజయసాయిరెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శుక్రవారం నెల్లూరు నగరంలోని విపిఆర్ కన్వెన్షన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డికి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై విజయసాయి రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో చర్చించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపతి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, వైసిపి సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, వైసిపి ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు విజయసాయి రెడ్డికి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈవీఎం కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పూర్తి :డిఈఆర్వో

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లాలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్(ఎఫ్.ఎల్.సి) సెంటర్లో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డి.ఆర్.ఓ పెంచల్ కిషోర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో అమరావతి నుంచి ఈ.వి.ఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ సెంటర్ల భద్రత ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ... ఈ నెల 16 నుంచి ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిఆర్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమం 20 రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ సెంటర్లల్లో భద్రతా ఏర్పాట్లలో భాగంగా పోలీస్ సెక్యూరిటీ, వెబ్ క్యాస్టింగ్, సీసీటీవీ లు ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు ప్రతిరోజు ఒక్కరు మాత్రమే ఫస్ట్ లెవెల్ చెకింగ్ రోజున అనుమతించడం జరుగుతుందని వివరించారు.

ఉపాధిలో సామాజిక తనిఖీ : ఏపీవో

విశాలాంధ్ర-తొట్టంబేడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆ పథకం అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసరు సుజాత తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తొట్టంబేడు మండల పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఈ తనిఖీలు ఉంటాయన్నారు. ఆడిట్ సిబ్బంది బృందాలు విడిపోయి ఈ తనిఖీలు నిర్వహిస్తారని సుజాత తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ సిబ్బంది ఈ బృందాలకు సహకరించాలని ఆమె కోరారు.

తిరుపతి అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపిని వ్యతిరేకించండి

తిరుపతి అభివృద్ధికి టీటీడీ బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలి - వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్.

విశాలాంధ్ర - తిరుపతి: నగరం అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి పార్టీని వ్యతిరేకించాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు తిరుపతి ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపత అభివృద్ధిని అడ్డుకుంటున్న మతోన్మాద బీజేపీ పార్టీని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయప నేని హరికృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు మంజూరు చేయాలని తిరుపతి నగర ప్రజలు అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా మూడు రోజుల క్రితం టీటీడీ పాలక మండలి సమావేశంలో ఒక శాతం నిధులు కేటాయిస్తే, తిరుపతి అభివృద్ధిని జీర్ణించుకోలేని మతోన్మాద బిజెపి పార్టీ నాయకులు మరియు విశ్వహిందూ పరిషత్ నాయకులు నిధుల కేటాయింపును అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని వీరికి తిరుపతి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇలాంటి అభివృద్ధి నిరోధక శక్తుల పట్ల తిరుపతి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తిరుపతి అభివృద్ధికి ఎవరైతే అడ్డుపడతారో వారికి తగిన విధంగా బుద్ధి చెప్పడానికి తిరుపతి ప్రజలను చైతన్యవంతం చేసి బీజేపీ నేతలు కు తగిన గుణ పాఠం చెప్తామని హెచ్చరించారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు మంజూరు కోసమే తిరుపతి ప్రజలతో ఒక సదస్సును ఏర్పాటు చేసి ప్రజా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, కే వై రాజా, ఎన్ డి రవి, పద్మనాభ రెడ్డి ,రామకృష్ణ ,రత్నమ్మ, ఎన్ శ్రీరాములు, కాలయ్య, జింక నాగరాజు, వెంకటేష్ సురేష్ ప్రమీలమ్మ, విజయ, అల్లా బక్షు, సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, జై చంద్ర, మాధవ్, బుజ్జమ్మ, వేణు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరత్నం ,సురేంద్ర, గంగా తదితరులు పాల్గొన్నారు.

సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలి - ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల వసూళ్లు నిలిపివేయాలి

స్మార్ట్ మీటర్లు వద్దు -సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - గూడూరు : విద్యుత్ చార్జీలు పెంచి పేద, సామాన్య ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని సీపీఐ, సీపీఎం నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, సీపీఎం కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొడుతోందన్నారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వాడకం పెరగకపోయినా ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు ఛార్జీల పేరుతోచార్జీల భారాన్ని మోపుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు కరెంట్ షాక్ ఇస్తున్నాయన్నారు. గత ఏడాది కరెంటు ఛార్జీలు పెంచి రూ. 1400 కోట్ల భారం మోపిందన్నారు. స్లాబులు మార్చేశారన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత 10 ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు అప్పుడే బిల్లులు కట్టినప్పటికీ, మళ్లీ సర్దుబాటు ఛార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ. 6 వేల కోట్ల భారం వేశారన్నారు. గత నాలుగేళ్లలో రూ.25 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రజల నెత్తిన మోపారన్నారు. కరెంటు బిల్లులే కాకుండా ఫిక్స్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు ఛార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారన్నారు. రాజకీయ అవినీతిపరులు, కార్పొరేట్లు, పాలకులు కుమ్మక్కైపోయారు. రెండు మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్ను 7 బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నారని తెలిపారు. ఇటీవలనే నిబంధనలకు విరుద్ధంగా హిందూజా సంస్థకు 1200 కోట్ల రూపాయలు అప్పనంగా చెల్లించారన్నారు. రేపో, మాపో సర్దుబాటు ఛార్జీల పేరుతో మళ్లీ ఈ భారం వేస్తారన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి, ఉచిత విద్యుత్ ఎసరు పెట్టబోతున్నారు. ప్రతి కనెక్షన్ కు సుమారు 13,000 వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కాంట్రాక్ట్ అదాని కంపెనీకి ఇస్తున్నారన్నారు. కార్పొరేట్ల దోపిడీ ఆపి, ప్రభుత్వాల అవినీతిని అరికడితే కరెంటు ఛార్జీలు పెంచకుండా తగ్గించవచ్చన్నారు. ఎలా తగ్గించవచ్చో విద్యుత్ నియంత్రణ మండలిలో వామపక్షాలు, ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు పలుసార్లు రాతపూర్వకంగా వివరించినా ప్రభుత్వానికి పట్టలేదన్నారు. ఇక ప్రభుత్వంపై పోరు తప్పదన్నారు. ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, గుండాల రమేష్, ఎంబేటి చంద్రయ్య, సీపీఎం నాయకులు మణి, టీవీఆర్, రెడ్డి, సురేష్, రమణయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

అయ్యో...! మరుగుదొడ్ల నిర్వహణ ఇలాగేనా...?

ఇబ్బంది పడుతున్న ముక్కంటి భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర ఆలయ సమీపంలోని జలవినాయస్వామి ఆలయం పక్కన ఉన్న ఉచిత మరుగుదొడ్లు ఇవీ. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ఆలయం వారు వీటిని ఏర్పాటు చేశారు. ఇక్కడ పురుషుల కోసం ఆరు మహిళల కోసం ఆరు మరుగుదొడ్లు నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉంది. వీటి నిర్వహణ తీరు చూస్తే రెండవ సారి ఎవరూ అక్కడకు వెళ్లరు. మహిళల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు కానీ... పురుషుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు కానీ తలుపులు లేవు. తలుపులు లేకుండా మరుగుదొడ్లు ఎలా వినియోగించుకోవాలో అధికారులకే తెలియాలి. అత్యవసర, విధిలేని పరిస్థితిలో వీటిని భక్తులు వీటిని వినియోగించుకోవాల్సి వస్తోంది. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడం లేదు. ఈ కారణంగా ఇవి దుర్వాసన వెదజల్లుతుంటాయి. ఈ దుర్వాసనతో మరుగుదొడ్లలోకి వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. ఇక కొళాయి సక్రమంగా లేక పోవడంతో ఎపుడూ నీరు వెళుతూనే ఉంటుంది. ఆలయ అధికారులకు ఈ విషయం తెలిసినా ఎందుకో పట్టించుకోవడం లేదు. ఈ కారణంగా భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ముక్కంటి ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి వారు ఇకనైనా స్పందించి ఈ మరుగుదొడ్లకు మోక్షం కల్పించాల్సి ఉంది.

ఎస్వీసిఈ లో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి- కరకంబాడి మార్గమధ్యంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని కళాశాల జాతీయ సేవా పథకం ,ఓయ్ ఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్ట్ మరియు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, రుయా మెడికల్ ఆఫీసర్ హరిత కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకరు రక్త దానం చేసే రక్తాన్ని అత్యవసర సమయాలలో ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో 210 యూనిట్ రక్తాన్ని విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పి చంద్రయ్య ,డాక్టర్ సుజన్ కుమార్ ,నరేష్ కుమార్, అంజన్ కుమార్ రెడ్డి, డాక్టర్ టి చంద్రశేఖర్ ,డాక్టర్ షేక్ రఫీ కిరణ్ ,డాక్టర్ సి చంద్రశేఖర్ రెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డి తో బల్లి దంపతులు

విశాలాంధ్ర - చిల్లకూరు : రాజ్యసభ సభ్యులు, ప్రాంతీయ సమన్వయ కర్త , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుంబాక విజయ సాయిరెడ్డి ని శాసన మండలి సభ్యులు, యంయల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి మరియు వారి సతీమణి తిరుమల తిరుపతి దేవస్థానం వైద్య సలహాదారు డాక్టర్ శ్వేత శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేసారు.

స్మశాన వాటికకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం విందూరు గ్రామంలో స్మశాన వాటికకు దారి సమస్యను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. కిరణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. స్వయంగా వెళ్లి రికార్డులను పరిశీలించి స్థల పరిశీలన చేశారు. వారితోపాటు ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే గూడూరు, తహసీల్దార్ బాల లీలారాణి, ఆర్ఐ చక్రీ, వీఆర్ఓ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం సమస్యలు తెలిపిన ప్రజలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మునిసిపాలిటీ పరిధి బంగారు పేట సచివాలయం పరిధిలోని 1వ వార్డు,2వ వార్డు లో ఆరవ రోజుగడప గడప కు మన ప్రభుత్వం రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే.మన రాష్ట్రలి కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తనేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారబంగారు పేట సచివాలయం 1వ,2వ వార్డు వార్డు పరిధి లో గడప గడపకులి లి తిరుగుతూలిప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా వాటిలోని పలువురు ప్రజలు వార్డ్ లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు వార్డులో తాగునీటి సమస్య అధికంగా ఉందని డ్రైనేజీ వ్యవస్థ రహస్యంగా ఉందని పలువురు ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ప్రతి ఒక్క సమస్యను తన శక్తి మేరకు విధంగా అధికారులతో చర్యలు చేపడతానని తెలిపారు .సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని తెలిపారు.

అపుస్మా నాయకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రతిష్టత్మక ఏడ్యుకేషనల్ వరల్డ్ గ్రాండ్ జ్యూరీ అవార్డు 2023కు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (అపుస్మా)నేతలు రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ నగరిమడుగు విశ్వనాథ రెడ్డి, తిరుపతి నగర అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, నగర ఉపాధ్య క్షులు శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రాజులను స్థానిక తిరుపతి వరదరాజనగర్లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆధార్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, సంకల్ప సేవా సమితి నాయకులు కేవీ రత్నం, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి గండికోట సుబ్రహ్మణ్యం, నగర కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన ట్రక్కు ఆటోడ్రైవర్

విశాలాంధ్ర - చిల్లకూరు : జాతీయ రహదారిపై వరగలి అడ్డరోడ్డు వద్ద ఆగి ఉన్న ఆటో ను , మద్యం మత్తులో ఉన్న ట్రక్కు ఆటోడ్రైవర్ డీకొట్టిన ప్రమాదం శుక్రవారం జరిగింది. ముందు ఆటోడ్రైవర్ శశికి గాయాలు అవడంతో, 108 ప్రభుత్వ వాహనంలో చికిత్స నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్య శాలకు తరలించారు. చిల్లకూరు ఎస్ఐ అంజిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలవగుంట భరత్ రెడ్డిచే క్రికెట్ కిట్లు పంపిణి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు యువతకు క్రికెట్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఆశయంతో క్రీడా సామాగ్రి ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. తాను ఇప్పటికే తొట్టంబేడు మండల పరిధిలో యువతకు క్రికెట్, వాలీబాల్ తో వివిధ రకాల క్రీడా సామాగ్రి అందించినట్లు ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి గుర్తు చేశారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ పరిధిలో రెండవ శనివారం పురస్కరించుకుని ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఆపేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ వాసురెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి గ్రామీణం, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, ఏర్పేడు, కేవీబీపురం మండలాల పరిధిలో విద్యుత్ సరఫరా ఆపేస్తామని వాసురెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇది గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పీసీసీ ప్రధాన కార్యదర్శిగా గౌడపేరు చిట్టిబాబు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పీసీసీ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి జిల్లాకు చెందిన గౌడపేరు చిట్టిబాబు నియమితుల య్యారు. పీసీసీ ఎస్సీ విభాగం కో చైర్మన్ గా ఉన్న చిట్టిబాబును నియమిస్తూ ఆ మేరకు కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి.వేణుగోపాల్ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనకు ఈ బాధ్యత రావడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, నాయకురాలు ప్రియాంక గాంధీ, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ సాకేశంకర్లకు రుణపడివుంటానన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం :ఎంపీపీ

విశాలాంధ్ర - వెంకటగిరి : జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒక వరం అని వెంకటగిరి మండల ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం చలికంపాడు గుర్జాగుంట ఏర్పాటు చేసిన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం విధానాన్ని, వైద్యులని, ఏఎన్యమ్ లని, సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకొని రాబోవు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గురించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎంపీపీ తనుజ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుతున్నా రన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్లు వై పల్లవి సిఐఎస్ రెడ్డి ప్రసాద్ శ్వేత ధనుంజయ నారాయణమ్మ పీఎంఓపి డియల్‌డివో వాణి 390ఓపీలు మొత్తం 75 ఆయుష్మాన్ భారత్ కార్డులు మంజూరు కాగా వాటిలో 14 పంపిణీ చేశారు.

కరెంట్ షాక్‌తో బాలుడు మృతి

డక్కిలి మండలంలో విషాదం

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా,డక్కిలి మండలం నరసనయుడుపల్లి గ్రామానికి చెందిన,మోరా పెంచలనరసింహులు కూరుడు మోరా పెంచలప్రసాద్,నాలుగు సంవత్సరాలు బాలుడు నరసనాయుడుపల్లి గ్రామంలో ఎల్,టీ లైన్ తెగి కిందపడి ఉన్న కరెంట్ తీగాను పట్టుకుని అక్కడికి అక్కడే మృతి చెందేడు. నిత్యం కూలి పని చేసుకుని జీవనం సాగించే ఆ కుటుంభంలో ఈ దారుణం ఒక్కసారిగా గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తదుపరి విషయం తెలుసుకున్న డక్కిలి మండలం సబ్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, సబ్ స్టేషన్ సిబ్బంది, జే.ఇ అశోక్ కుమార్,లైన్ మెన్ బాబు, జే.ఎల్, ఎం.వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకుని పర్సలించి, కేసు, దర్యాప్తు చేస్తామని తెలియజేశారు.

పిసిసి ఉపాధ్యక్షుడుగా దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ(పిసిసి) ఉపాధ్యక్షుడుగా దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి.వేణుగోపాల్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాంభూపాల్ రెడ్డి తిరుపతిలో మాట్లాడుతూ 1990లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన తనను గిడుగు రుద్రరాజు ఆశీస్సులతో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రఘువీరారెడ్డి అండతో ఈ రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించిన ఈ శుభసందర్భంలో అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని రాంభూపాల్ పేర్కొన్నారు . కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని, పార్టీకి పునర్ వైభవం తేవడమే లక్ష్యంగా కృషి చేస్తానని రాంభూపాల్ స్పష్టం చేశారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - చిల్లకూరు : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించడం జరిగింది అని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు శుక్రవారం ముత్యాలపాడులో జరిగిన కార్యక్రమంలో తెలిపారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసారు. జడ్పీటీసీ మన్నెం శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందించాలని ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం తో ఈ పథకం ప్రవేశ పెట్టారు అన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా యోగా జట్టుకు ఎంపికైన అనుపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : శ్రీకాళహస్తి వేదికగా జరిగిన చిత్తూరు జిల్లా యోగ సెలక్షన్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుపల్లి విద్యార్థులు యు-17 బాలికల విభాగంలో బి శశికళ పి సంజన యు-14 విభాగంలో బి యువరాణి వి దివ్యశ్రీ జిల్లా జట్టుకు ఎంపికైనట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం హరికుమార్ మరియుఆ పాఠశాల పిడి ఎస్ సురేష్ తెలియజేశారు ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 28వ తేదీ నుంచి పశ్చిమగోదావరి జిల్లా వీరవసరంలో జరిగే పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు,కార్యక్రమంలో అనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.